


సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 34 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 26 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00







# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

## -ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం-శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

శ్రీనగర్,ఏప్రిల్ 25 :
పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.



# శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

## -కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి

కాన్పూర్,ఏప్రిల్ 25
జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా..



శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగీ.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

**ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

**యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**

సిద్దిపేట,ఏప్రిల్ 25 : తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ



మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

**వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు - బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్ 25 :
రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం




చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

## -ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ,ఏప్రిల్25
పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చునున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.



# శాంతిభద్రతలపై రాజీలేదు

## -డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

కాకినాడ,ఏప్రిల్25( ) : శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు



సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు-మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# రైతు శ్రేయస్సు కోసమే

# భూ భారతి చట్టం

## -భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## - తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి






జహీరాబాద్ సూర్య న్యూస్ ఏప్రిల్ 25 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతీ చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమాలు శుక్రవారం కోహీర్,ఝరాసంఘం, న్యాల్కల్ మండల కేంద్రాలల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌ??శ్రీ.వల్లూరి.క్రాంతి ,అడిషనల్ కలెక్టర్ గౌ??శ్రీ.మాధురితో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి .వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం,భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్ రెడ్డి, వివిధ మండలాల తహశీల్దార్లు,ఎం.పి.డి.వోలు,వ్యవసాయ శాఖ అధికారులు, జహీరాబాద్ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ యం.పి.పిలు,మాజీ జెడ్పీటీసీ లు,యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు, మూడు నెలల పీఎఫ్ డబ్బులు చెల్లించాలి

### గాయపడ్డ కర్మికున్ని ఆదుకోవాలి...

### సీఐటీయూ డిమాండ్...



సూర్య న్యూస్ ఏప్రిల్ జహీరాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్యం తగదని తక్షణమే పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వాలని, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు చెల్లించాలని పనిలో గాయపడ్డ సామెల్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు ఈ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రెక్కాడితేగానే డొక్కడని పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు నిత్యం ఉదయం ఐదు గంటలకు డ్యూటీలకు చేరుకొని విధులు నిర్వహిస్తున్న జీతాలు చెల్లించడంలో మాత్రం తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదని మూడు నెలలుగా పిఎఫ్ కూడా చెల్లించకపోవడం దారుణమని అన్నారు. పనిలో గాయపడ్డ సామెల్ ను విద్య ఖర్చిలకోసం ఆదుకోవాలని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్న పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు యశోద మానిక్ , సిద్దమ్మ, తుకారాం, తదితరులు పాల్గొన్నారు


# బ్రహ్మోత్సవాల సందర్భంగా క్రికెట్ పోటీలు

### ఎంఎంపి రైజర్స్ జట్టు గెలుపు




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 25 చింతపల్లి మండలం మోదుగుల మల్లెపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజుల నుండి గ్రామంలో ఎం ఎం పి ఎల్ సీజన్ - 1క్రికెట్ టోర్నమెంట్ ఆ గ్రామానికి చెందిన ముద్దం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ క్రీడలో రెండు టీములు పాల్గొన్నప్పటికీ ఎంఎంపి రైజర్స్ టీం ఈ క్రీడలో విజేతగా నిలిచింది. మొదటి బహుమతి 11,111 రూపాయలు, ఫీల్డ్ మెమొంటో, ముద్దం మల్లేష్ గౌడ్ అందించగా, ద్వితీయ బహుమతి బి. యుగేందర్ 5116 విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ కిట్టును గండు జంగయ్య స్పాన్సర్ చేశారు. మిగతా విన్నర్స్ కు టీ. జంగయ్య మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఏం రవికుమార్, కె. శివ గౌడ్, క్రీడాకారులు క్రాంతి రెడ్డి, గిరిబాబు, జె శ్రీనయ్య, పి శివకుమార్, జి చింటూ, జి గణేష్, గడిగ సురేష్, గురుగంటి శేఖర్, మద్దెల లతీఫ్, వనం శివ, బట్టు చరణ్, గండు నరేష్, గండు జస్వంత్, ఎస్ శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మోదుగుల మల్లెపల్లిలో రథోత్సవం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25 చింతపల్లి మండలం మోదుల మల్లేపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా కుర్మాచల శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగుబంగారమై గత 200 వందల సంవత్సరాలకు పూర్వం గ్రామ సమీపంలో గుట్టపై శ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్రమూర్తి ఆలయం ఆనాటి పెద్దలు నెలకొల్పడం జరిగింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం గ్రామంలో స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఆనవాయితీగా జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా దాతల సహకారంతో ఈ సంవత్సరం కూడా వేలాది మంది భక్తుల నడుమ స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. అదేవిధంగా వారం రోజులు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంగరంగ వైభవంగా యువకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని రథోత్సవం పై కూర్చోపెట్టి భక్తిశ్రద్ధలతో జైశ్రీరామ్..జైశ్రీరామ్...అంటూ నినాదాలు చేస్తూ యువకులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమానికి పలువురు పలువురు బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరై స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాన్నించి విచ్చేసిన భక్తులకు మాజీ ఎంపిటిసి మోర సత్తెమ్మ కుమార్తె పానకత్త కలమ్మ భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గండు శ్రీనివాస్, గడిగ నరసింహ్మ, కొప్పుల జంగయ్య గౌడ్, గండు వెంకటయ్య, ముద్దం కృష్ణయ్య గౌడ్, గడిగ వెంకటయ్య, గడియ మారయ్య, చందూరు అబ్బయ్య, తమ్ముడగోని జంగయ్య, మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, గ్రామ పెద్దలు, వేద పండితులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శిసమ్మిడి ప్రకాష్ రెడ్డి, సమ్మిడి విజయరామ్ రెడ్డి, మాజీ ఓబీసీ సెల్ కమిటీ సభ్యులు తల్లోజు ఆచారి, కేతావత్ లాలు నాయక్ జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి, కురంపల్లి మాజీ సర్పంచ్ దావా శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ గా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి



తుర్క యంజాల్-సాయి సూర్య:
తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ గా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు రావడంతో శుక్రవారం ఆయన భాద్యతలు స్వీకరించారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో గ్రేడ్ - 2 కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ అదనపు భాద్యతలు చేపట్టారు. ఇదే మున్సిపాలిటీలో కమిషనర్ గా విధులు నిర్వహించిన అమరేందర్ రెడ్డి సెలవులపై వెళ్లడంతో రవీందర్ రెడ్డికి ఇంచార్జ్ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల, తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో తుర్క యంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి



సాయి సూర్య న్యూస్-కొండమల్లేపల్లి మండలం అడిశర్ల పల్లి ఏప్రిల్26
ఈరోజు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మృతుడు అయిన వంగాల లవయ్య తండ్రి పద్మాచారి గ్రామం అనుముల మండలం అను ఇతను తన బంధువుల ఇంటికి దేవరకొండకు వెళ్లి బంధువులను కలిసి తిరిగి తన స్వగ్రామం తన బైక్ పై వెళుచుండగా మార్గమధ్యలో సంజీవని ట్రస్ట్ చిన్న అడిశర్ల పల్లి గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో ఎదురుగా సాగర్ వైపు నుండి వస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు నెంబర్ ఏపీ 40%% 0166 గలదాని డ్రైవర్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక ఎదురుగా మృతుడికి టక్కరూ చేయడం వలన తల పగిలి ఎడమ కాలు ఎడమ చేయి విరిగి అక్కడికక్కడే చనిపోయినాడు తన భార్య అయిన వంగాల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తగు విచారణ జరుగుచున్నది ఇట్లు ఎస్సై కొండమల్లేపల్లి

# శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



సాయి సూర్య న్యూస్:-కొండమల్లేపల్లి ఏప్రిల్ 25
మండల పరిధిలోని కొలుముంతల పహాడ్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి దశరథం- రమణమ్మల కుమార్తె అశ్విని- శ్రీనివాసుల వివాహ నిశ్చితార్థం (ఎంగేజ్మెంట్) కార్యక్రమాన్ని దేవరకొండ రోడ్డు లోని జనప్రియ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ ధూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి ,మాజీ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్, ఏరుకొండ రాము, తోటపల్లి కిరణ్, నెల్లికంటే దామోదర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, గణపురం రాంబాబు ,బొడ్డుపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర గొల్ల తండాకు చెందిన ఒక వ్యక్తి అదృశ్యం

### ఎవరికైనా కనపడితే యాచారం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 25):. యాచారం మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామపంచాయతీ సమీపంలో ఎర్ర గొల్ల తండాకు చెందిన తూల్చ (60) వృద్ధుడు, సుమారు మూడు రోజుల క్రితం ఇంటిలో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు, బంధువులకు ఫోన్ చేసిన, చుట్టుముట్టు గ్రామాలలో వెతికిన కనిపించకుండా పోవడంతో యాచారం పోలీస్ స్టేషన్లో ఆయన కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కుటుంబ సభ్యులు వివరాల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఎక్కడనైనా, తూల్చ కనిపిస్తే యాచారం పోలీస్ స్టేషన్ కి, లేదా కుటుంబ సభ్యులకి తెలపాలని యాచారం సీఐ ప్రకటన చేశారు.

# నీటి సంపులో పడి బాలుడు మృతి



చింతపల్లి,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25
ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి ఎక్స్ రోడ్డువద్ద గండికోట మురళి సరస్వతి కుమారుడు గండికోట సతీష్ 6సం. తల్లితండ్రులు ఇంట్లో ఉండగా సతీష్ బయటఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఇంటి ముందు ఉన్న నీటి సంపులో జారిపడి మరణించాడు. తల్లితండ్రులు బాబు గురించి వెతుకగా తన ఇంటి ముందున్న నీటి సంపులోనే బాబు మృదేహం లభ్యమయింది. ఒక గానొక్క కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించిన దృశ్యం చూస్తే పలువురిని కంటతడి పెట్టించింది.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

శనివారం 26 ఏప్రిల్ -2025

# మాడుగుల, ఆమనగల్ ప్రాంత రైతులకు భూభారతిపై అవగాహన సదస్సు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25 భూభారతి చట్టం-2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 పై మాడుగులవాసవి ఫంక్షన్ హాల్, ఆమనగల్ లక్ష్మీ గార్డెన్ లో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కల్వకుర్తి నియోజకవర్గం శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల



భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్-బి లో ఉన్న



భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మాడుగుల లోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34 మంది లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. అంతేకాకుండా స్థానికంగా లంబాడీలకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆధీనంలో 54 బోరు మోటర్లను ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన బోరుమోటర్లను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




నంద్యాల

చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

# మాణిక్యమ్మ సెల చెంచు గిరిజనుల గుడిసెల కు టార్పాలిన్ పట్టాలు కప్పిన శ్రీ కే వెంకట శివ ప్రసాద్,పి ఓ, ఐ టి డి ఎ, తాసిల్దార్ శ్రీ కె.వి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల



నంద్యాల

నల్లమల అడవుల్లో నివాసం ఉండే చెంచు గిరిజనులకు నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గణియ వారి ఆదేశాల మేరకు శ్రీశైలంలోని చెంచుగూడెం మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీశైలం ఐటీడీఏ శ్రీ కే వెంకట శివ ప్రసాద్, కె వి శ్రీనివాసులు తాసిల్దార్ శ్రీశైలం, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల వారి చేతుల మీదుగా ఈరోజు 25 ఏప్రిల్ 2025వ తేదీన 30 చెంచు గిరిజనుల (అడవిబిడ్డలు) కుటుంబాలకు శ్రీశైలం సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య ఆధ్వర్యంలో పంచడం జరిగింది.

చెంచులు నివాసం ఉండేది అడవి ప్రాంతం కావున వర్షాలకు ఎండలకు ఇబ్బంది లేని విధంగా టార్పాలిన్ పట్టాలను చెంచు గుడిసెలపై కప్పి చెంచు గిరిజనులకు తగు సూచనలు చేయడం జరిగింది. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ శ్రీశైలం వారు మాట్లాడుతూ చెంచులు అందరు కూడా ప్రభుత్వం అందించే వాటిని, అలాగే రెడ్ క్రాస్ సొసైటీ వంటి సేవా సంస్థలు అందించే ఉపకరణాలను అన్నిటిని కూడా జాగ్రత్తగా, ఐక్యతా గా వాడుకోవాలని మంచిగా వాడుకుంటే భవిష్యత్తులో సేవా సంస్థల నుంచి మరిన్ని అవకాశాలు వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించగలమని చెంచుల పిల్లలను స్కూల్ చేర్పిస్తే వారికి కావలసిన వస్తువులు వసతులు అన్నీ కూడా ఏర్పాటు చేస్తామని చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని తెలియజేశారు అలాగే ఎమ్మార్వో గారు మాట్లాడుతూ ఐటిడిఎ %ూా% గారు మరియు రెడ్ క్రాస్ సొసైటీ వంటి సేవా సంఘాలు చెంచుల అభివృద్ధికి వారి జీవన శైలి మెరుగు పరచడం కోసం ఎన్నో వేల రూపాయలు ఖర్చు చేసి వారి అభివృద్ధికి పాటు పడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు.

నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అందిస్తున్నవాటిని సద్వినియోగంగా వినియోగించుకుంటే భవిష్యత్ లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని చెంచుల అభివృద్ధికి రెడ్ క్రాస్ సొసైటీ తరుపున భవిష్యత్ కార్యక్రమాలు చేపడతామని, శ్రీశైలం లో శివరాత్రి,ఉగాది పర్వదినాలలో స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు ఎంతో సేవలు చేశారని స్థానిక రెడ్ క్రాస్ కు అధికారులు సహకరిస్తే జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర కమిటీ సహకారంతో అడవి బిడ్డలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు

కార్యక్రమంలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు, స్థానిక తాసిల్దార్ శ్రీ కెవి శ్రీనివాసులు గారు, నంద్యాల జిల్లా అట్రాస్ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల గారు, శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ గారు అలాగే శ్రీశైలం బ్రాంచ్ సభ్యులు శ్రీ ఎస్ భాస్కర్, స్ వి స్ మల్లికార్జున, అధ్యాపకుల %జూ%. రవికుమార్, సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు



# సాయిరెడ్డిగూడెంలో ఘనంగా కాటమయ్య, ముత్యాలమ్మ బోనాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25

చింతపల్లి మండల పరిధిలోని సాయి రెడ్డిగూడెం గ్రామంలో కొలువు తీరిన గ్రామ దేవతలైన శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామికి గురువారం రాత్రి ఘనంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమ%శీ% నిర్వహించారు. అనంతరం గ్రామంలో, కాటమయ్యకు బోనాలు, ముత్యాలమ్మకు బోనాలు భక్తిశ్రద్ధలతో మహిళలు శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట పండుగ వాతావరణం కనిపించింది. కాటమయ్యకు, అమ్మవారికి ప్రతి ఏట బోనాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో కాటమయ్యకు, ముత్యాలమ్మ అమ్మవారికి భాజా భజంత్రీలతో, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా బోనాలు ఎత్తుకొనివెళ్లి నూతనవస్త్రాలు,బోనాలు సమర్పించి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్ గ్రామ పెద్దలు బాల్ జంగయ్య గౌడ్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, గౌడ సంఘ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధిపట్ల ప్రజలు జాగ్రత్త పడండి

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్.**




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 25

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో గల బస్తి దవాఖానలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకున్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రత్యేకంగా వాన కాలంలో నిలిచిన నీటిమీద దోమ వాలడం వలన ప్రజలు మలేరియా బారిన పడతారని, అలా మలేరియా బారిన పడకుండా ఉండాలంటే వానాకాలంలో నీటి నిల్వలను అరికట్టాలని, మొక్కలపైన దోమల వాడకుండా మొక్కలకు పిచికారి చేయాలని, అదేవిధంగా ప్రజలు దోమతెరను వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన స్టాఫ్ నర్స్ విజేత, నాయకులు చెరుకూరి కిషన్, యాచారం యాదయ్య, కొండ్రు భాస్కర్, మున్సిపాలిటీ కార్మికుల సూపర్వైజర్ పెదగారి లక్ష్మయ్య, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ క్యాంపెయిన్.



తుర్కయంజాల్-సూర్య టుడే:రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ క్యాంపెయిన్? నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో .. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి టీపీసీసీ సెక్రటరీ శివకుమర్ లు హాజరయ్యారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రచారంలో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహించి.. బీజేపీ-, ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్?ను, రాజ్యాం గాన్ని ఎలా కించపరుస్తోందో ప్రజలకు తెలపాలని బెళగావి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సేవాదళ్ నాయకులు మంకాల దాస్ ,గడ్డి న్నారం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భాస్కర చారి . తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొత్త కురుమ యశ్వంత్,టి. పి. సి. సి సభ్యులు కాకుమాను సునీల్,మాజీ కౌన్సిలర్లు,కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, నాయకులు సామ భీమ్ రెడ్డి లిక్కి వెంకట్ రెడ్డి, శ్యామల,గుండా శ్రీశైలం భాస్కరరావు గుండ్ల అర్జున్ ఎరుకలి రవి, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల
ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక – నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఎప్పటికపుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారులు, ఫోన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2007, 2009 సంవత్సరాలలో చామకలువకు వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడం 15–20 రోజుల సమయం పట్టిందని, ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే వాటిని నివారణకు పకడ్బందీ చర్యల నివారణకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటకు నష్టం వాటిల్లడం, కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కుందునదిలో కలవడం తదితర అంశాలపై దృష్టి సారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్ తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులలోని మెకానికల్ గేట్స్ ఎప్పటికపుడు తనిఖీ చేయాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్ బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్ వే లు వున్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 130ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులకు ఉపాధి హామీ క్రింద వాటిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంగమేశ్వరం నుండి తెలంగాణ వైపు బోట్ల ద్వారా ప్రజా రవాణా జరుగుతుందని వాటికి సంబంధిత శాఖల నుండి అనుమతి ఉండేలా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా గోగ్రాసము అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి చిన్న నీటి సమస్య కూడా తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకులు కూడా ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుకుంటూ, క్లీనింగ్ కూడా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిడిఎఫ్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ వారిచే డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీ చేసి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక తయారీకి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబందించిన అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలు మండల స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిలు, డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6 వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని, అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# డోన్ లో 20.05 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

డోన్ న్యూస్
డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సీఎంఆర్ఎఫ్ నిధులను పంపిణీ చేశారు. పట్టణంలోని టిడిపి ఆఫీసులో రూ. 20.05 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయ నిధులు పేదల పాలిట వరమని ఆమె కొనియాడారు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారి సహకారంతో నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు.



# ఘనంగా ప్రపంచ పశు వైద్య దినోత్సవం.

రుద్రవరం.
ఘనంగా పశువైద్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె గిడ్డయ్య ఆదేశాల మేరకు రుద్రవరం పశువైద్యశాల ఆవరణలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారిని భాగ్యలక్ష్మి విచ్చేసి పశువులు మనుషుల జీవితాలలో అంతర్భాగమన్నారు. పశువైద్య సిబ్బంది సేవల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ పి మనోరంజన్ ప్రతాప్ పశువైద్య సేవల గురించి ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ 1962 సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ దుర్గాప్రసాద్, మండల ఏవో సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు గోపాలమిత్రలు మరియు ఏహెచ్ఎలు 1 9 6 2 సిబ్బంది ఫరూక్ చంద్ర ఆంజనేయులు



## ఉగ్రవాదాన్ని ఖండిద్దాం – అమరులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం అను నినాదంతో నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ




నంద్యాల
జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించేందుకు నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఈ భారీ నిరసన ర్యాలీ జరిగింది. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపారవేత్తలు, నంద్యాల జిల్లా ఇమాముల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరసమాజం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, మరెంతోమంది గాయపడటం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ దాడి దేశంపై జరిగిన దాడిగా చూస్తున్నామని భారతీయుల మనోధైర్యాన్ని శత్రు బుల్లెట్లు ఎప్పటికీ ఆపలేవన్నారు. ఉగ్రవాదాన్ని తక్షణమే తుడిచిపెట్టేలా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాలలో ఒక్క పిలుపుతో నంద్యాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, అడ్వాకెట్లు, వ్యాపారస్తులు, నంద్యాల ప్రజలు అన్ని వర్గాల వారు ఐకమత్యంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు ప్రశంసించారు.

# దోమల నివారణతోనే మలేరియా దూరం–డాక్టర్ బాబు.

రుద్రవరం.
దోమల నివారణతోనే మలేరియాను దూరం




చేయవచ్చు అని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు. శుక్రవారం నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలకు మలేరియా జ్వరం గురించి జ్వరం వస్తే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ర్యాలీ ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం డాక్టర్ బాబు మాట్లాడుతూ మలేరియా జ్వరము ప్లాస్మోడియా అనే పరాన జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కాటు ద్వారా మలేరియా సోకుతుందన్నారు.
మలేరియా సోకిన వ్యక్తికి లక్షణాలు చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరము రోజు మార్చి రోజు రావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వెంటనే సంబంధిత ఆశా కార్యకర్తల దగ్గరికి వెళ్లి ఆర్ డి టి కిట్ల ద్వారా రక్త పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.
మలేరియా నిర్ధారణ అయిన వెంటనే ప్లాస్మోడియం వైవాక్స్ అయినచో 14 రోజులు మరియు ప్లాస్మోడియం ఫాల్సి ఫారం ఆయనచో మూడు రోజులు చికిత్స పొందాలని తెలిపారు.
మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని, ప్రతిరోజు




సాయంత్రం ఐదు గంటలకే తలుపులు కిటికీలు మూసివేయాలి, మురుగునీరు చేరినచోట వేస్ట్ ఆయిల్ నీటిపై చల్లాలన్నారు. ఇలా ప్రతిరోజు చేసినట్లయితే దోమలను రాకుండా నివారించవచ్చని డాక్టర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బకాయిలు వసూలు చేయండి

**-80 లక్షలు పన్ను బకాయిలు**

**-మున్సిపల్ కౌన్సిల్ లో దయాసాగర్**

ఎమ్మిగనూరు
ప్రభుత్వ కార్యాలయం (పోస్టు ఆఫీసు,పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం ) నుండి 80 లక్షలు పన్ను బకాయిలు మున్సిపాలిటీకి ఉన్నాయని వీటిని వసూలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని టిడిపి మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఉగ్ర దాడులను మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ సంతాపం వ్యక్తం చేశారు. మొత్తం 30 అంశాలను ఆమోదించారు. ఇందులో కూడా సంస్థ నిరాకరించిన భవనాల నిర్మాణాల నిలివేతలను కొనసాగించడానికి అనుమతులు ఇస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానం చేసింది. అనంతరం దయాసాగర్ మాట్లాడుతూ
ఎమ్మిగనూరు మున్సిపలిటి కు ఏడాది ఆదాయం 12 కోట్లు వస్తుంది. ఈ జనరల్ నిధులను కమిషనర్ డ్రా చేసుకునే అధికారాన్ని ఆర్థిక శాఖ జీఓ ( ప్రభుత్వం) ఇచ్చింది. 15 ఫైనాన్స్ నిధులు 2021 నుండి 2026



వరకు 17 కోట్లు వచ్చాయి. ఇప్పటి వరకు కేవలం 5 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన 12 కోట్లు తో పాటు స్వచ్ఛ భారత్ నిధులు ఇతర పతకాల నిధులను 1 ఏడాది లోపు బీవీ సహకారం అభివృద్ధి జరుగుతుంది. ఏప్రిల్ 16 న %బూజ% నీరు నిలుపుదల చేస్తారు. పట్టణానికి త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చెరువులో నీటిని నిల్వ చేశారు. ఈ నీరు మే ఆఖరి వరకు సరిపోతాయి. ఆ తరువాత పులికనుమ ప్రాజెక్ట్ నుండి 0.7 టిఎంసి ను మనం వాడుకోవచ్చు. ఇందులో 2 సార్లు దశల వారీగా నీటిని వాడుకున్నా ఇంకా 0.6 టిఎంసి నీరు ఉంటుంది. ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పన్నులు వసూలు చేయడంలో చాల వెనకబడి ఉంది. రాష్ట్రంలో ఇంటి పన్నులు వసూలు లో 30 వ స్థానం,నీటి



పన్నులు వసూలు లో 9 వ స్థానంలో ఉన్నాం. ఇది చాలా బాధాకరం. ఇందుకు ప్రజలు కారణం కాదు. ప్రజలు బాగానే పన్నులు కడుతున్నారు. ప్రభుత్వ భవనాలు ఆఫీసులు పన్నులు కట్టడం లేదు. పోస్టాఫీసు 30 లక్షలు, ఎం పి డి ఓ ఆఫీసు 9 లక్షలు,పోలీస్ స్టేషన్ 28 లక్షలు, తహసీల్దార్ 25 లక్షలు తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కూడా పన్నులు కట్టలేదు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పన్నులు వసూలు చేసి అభివృద్ధి కు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కమిషనర్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, డిఈ, ఏఈ లు,మేనేజర్,శానిటరీ ఇన్స్పెక్టర్, ఆర్ఓ తో కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, ఇసాక్,అమాన్, నాగేషప్ప,బోయ బజారి, వహీద్ పాల్గొన్నారు.

# ఉగ్రదాడి అమానుషం

## - హిందూ ముస్లిం కలిసి ఉంటాం






: ఎమ్మిగనూరు
జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక ఉగ్ర దాడి అమానుషమని మస్జీద్ –ఏ –హాఫిజ్ (మార్కజ్)కమిటీ సభ్యులు యూసుఫ్ మౌలానా, ఇమ్రాన్ మౌలానా పేర్కొన్నారు. శుక్రవారం ఉగ్ర దాడిని నిరసిస్తూ మస్జీద్ –ఏ –హాఫిజ్ (మార్కజ్)కమిటీ ఆధ్వర్యంలో వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించారు . ఉగ్ర ముష్కరణ వెంటనే శిక్షించాలని,ముస్లింలు, హిందువులు బాయ్ బాయ్ అని అన్నారు. ఈ ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని, వారి కుటుంబాలకు అండగా ఉంటామని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సయ్యద్ చాంద్ ఫారుక్ అల్తాఫ్ మెకానిక్ బాషా పాల్గొన్నారు

# ఉగ్రవాద దుశ్చర్య సభ్య సమాజం తలదించుకునేలా ఉంది- యుటిఎఫ్

ఎమ్మిగనూరు
జమ్మూ కాశ్మీర్లో ఫహల్గాం పర్యాటక ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు, కౌలన్న రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప సిఐటియు నాయకులు గోవిందు,రాముడు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక సోమప్ప సర్కిల్ నందు కొవ్వొత్తులు వెలిగించి దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ చర్యలను ఖండించాలని, దేశ ప్రజలంతా ఒక తాటిపైకి వచ్చి ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ నాయకులు మద్రి రాజు,లక్ష్మన్న,చంద్రపాల్, ఎస్ సుధాకర్,ప్రశాంత్ భూపాల్ నారాయణ,శాంతిరాజు,శంకర్ నాయక్,శంకరయ్య,సుధాకర్,భాగ్యరాజు,నరసింహ,దేవపాల్,లతీఫ్ ,ఖాజన్న,కె.రాజు, తిరుపాల్ ఆంజనేయులు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఉగ్రవాదుల దాడులను ఖండించిన అంగన్వాడీలు

## - సరిహద్దుల్లో భద్రతను పెంచి మానవ ప్రాణాలను కాపాడండి.



వెలిగండ్ల,

వెలిగండ్లఅంగన్వాడి ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడులను ఖండించాలని శుక్రవారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 22 మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో పహాల్గాం (మినీ స్విట్జర్లాండ్) ఏరియాలో టూరిస్ట్ పర్యాటకుల ప్రోగ్రామును బలిగొన్న భయానక ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, విషాద సంఘటనలో మరణించిన 27 మంది కుటుంబాలకు ,తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలకు తీవ్ర విచారము, సంతాపాన్ని వ్యక్తం చేశారు .ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరిహద్దుల్లో భద్రతా దళాలు భారీగా ఉండి గట్టిగా ఉన్నప్పటికీ ఇలాంటి దాడులు పునరావతంపైవారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు .ఇది నిస్సందేహంగా భద్రతా యంత్రాంగం యొక్క తీవ్రవైఫల్యం అని ఆయన అన్నారు. స్థానికులకు పర్యాటకులకు భద్రతపై భరోసా కల్పించేలా అక్కడ భద్రత వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉందని దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని వారు కోరారు .ఈ ఘటనలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ బాదిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పగడాల చక్రిరావు, మొగళ్ళూరు అంగనవాడి సెక్టార్ లీడర్స్ గౌర్రె ముచ్చు సలో మి, దొడ్డ హైమావతి, అరుణ ,రాధ ,నాగేశ్వరమ్మ ,సుహాసిని ,రమాదేవి ,మల్లేశ్వరి, ఉమా, కుమారి, వరలక్ష్మి, నారాయణమ్మ, దీనమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రదాడులో మృతి చెందిన సోమి శెట్టి మధుసూదన్ రావు కుటుంబానికి సత్వరం ఎల్ఐసి ప్రీమియం అందించడం

కావలి,

మంగళవారంపహ్లాగావ్(జమ్మూకాశ్మీర్)లో జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన సోమిశెట్టి మధుసూదన్ కు "జీవన్ శ్రీ పాలసీ"(భారతీయ జీవిత భీమా సంస్థ,కావలి బ్రాంచ్) డెత్ క్లెయిమ్ మొత్తం 10,74,920 రూపాయలు %జా×జ% నెల్లూరు డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ కె .రామకృష్ణయ్య ఈరోజు(25-04-2025) మధ్యాహ్నం 3గంటలకు వారి ఇంటివద్ద నామినీ అయిన వారి తండ్రి సోమిశెట్టి తిరుపాలు కి అందజేయడం జరిగింది. డెత్ సర్టిఫికెట్ వగైరాలు లేకుండా కేవలం న్యూస్ ఛానల్ , న్యూస్ పేపర్స్ ఆధారంగా క్లెయిమ్ సెటిల్ చేయబడింది. ఈ కార్యక్రమంలో %జా×జ% నెల్లూరు డివిజన్ అధికారులు జి.ప్రసాదరావు యస్. ఫయాజ్ అహ్మద్, %జా×జ% కావలి శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఏ.బాలాజీ బాబు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యం. శ్రీనివాసరావు,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ డి.భాస్కర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రవాదుల దుశ్చర్యకు నిరసనగా "కావలి బ్యాంక్ అసోసియేషన్"

# ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో,నల్ల బ్యాడ్జీలతో నిరసన





కావలి,

లకాశ్మీర్ ఉగ్రవాది దాడిలో మరణించిన అందరికి,కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ కు నివాళులర్పిస్తూ నెల్లూరు జిల్లా... కావలి స్థానిక ట్రంక్ రోడ్ లోని యూనియన్ బ్యాంకు వద్ద బ్యాంకర్స్ అసోసియేషన్ కావలి వారిఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. భారతీయులపై ఉగ్రదాడులను ఖండించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హిందువులు అని చెప్పి మరి చంపటం దారుణమని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. ఉగ్రవాదులను హతం చేసి భారతీయుల సత్తా చట్టాలని కోరారు. కావలి వాసి మధుసూదన్ ఉగ్రదాడిలో చనిపోవడం చాలా బాధగా ఉందని ఆయన బంధువు వైవి రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి మధుసూదన్ రావు బంధువు వై వి రావు,యూనియన్ బ్యాంక్ సిబ్బంది వై శివదీప్తి,టి శ్రీనివాసులు,సి హెచ్ మురళి కృష్ణ, ఏ. లక్ష్మి, వై. సురేంద్ర, ఎం ఈశ్వర్, ఎస్ కే ఉమర్ షరీఫ్, పి. మాలాద్రి, జె. శ్రీను, పి. లక్ష్మీనారాయణ, మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది దిలీప్, అపర్ణ, ప్రత్యూష రవికుమార్ ,కృష్ణవేణి, కెవిబిఎల్ బ్యాంక్ సిబ్బంది జి. ప్రమోద్, పి. బాల సతీష్, కే .బాలు, పివి సుధాకర్, కె వి యన్. కుమార్,కోటక్ మెహేంద్ర బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగి, ఎస్ శేఖర్ కెనరా బ్యాంక్,యు బి ఐ బ్యాంక్ డి .లక్ష్మయ్య, ఎం తిరుమలరావు,ఇ. రాజేష్, ఏ శ్రీనివాసులు

# విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఉప్పుటూరి కొండప నాయుడు ఈ ఘటనపై ఖండిస్తున్నారు





వలేటివారిపాలె కాశ్మీర్లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా, దాడుల్లో చనిపోయిన వారికి శాంతి,సద్గతులు ప్రసాదించాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తూ,నివాళులర్పిస్తూ...

దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఇలాంటి దాడులకు భయపడకుండా కేంద్ర ప్రభుత్వం వెంట భారతీయులందరూ మద్దతుగా ఉన్నారు అన్న సందేశాన్ని ప్రభుత్వానికి ఇస్తూ.విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 7.00 గంటలకు వలేటివారిపాలెం గ్రామం లో హిందూ బంధువుల సహకారంతో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ జరుగింది . ర్యాలీ అనంతరం ఉగ్రదాడి లో మరణించిన హిందూ బంధువులకు నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో.విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండపనాయుడు గారు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈకార్యక్రమంలో.విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి ప్రజాపతి గోపాల్, భజరంగ్ దల్ సుబ్రహ్మణ్యం ,మాతృ శక్తి అరుణ, న్యాయవాది ప్రగడ శ్రీనివాస్, పరిషత్ కార్యకర్తలు శ్రీను, చిరంజీవి,శివరామయ్య,వంశీ,కిషోర్, మరియు హిందూ బంధువులుపాల్గొన్నారు.




# ఉగ్రదాడి లో బలైన మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటాము

## - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్ రెడ్డి

కావలి,

ఉగ్రదాడి లో బలైన మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటామని, సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్ రెడ్డి తెలిపారు. ఉగ్రదాడిలో బలైన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఎల్లప్పుడూ మధుసూదన్ కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఉన్నారని తెలిపారు. నేను కూడా దాడి సంఘటన, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి ధైర్యం తెలపడం జరిగిందన్నారు. గత కొద్ది రోజులుగా అందరూ కూడా ప్రభుత్వం నుంచి వస్తూ ఉన్నారని, మంత్రులు వచ్చి వెళ్లడం కూడా జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఇక్కడే ఉండి అన్ని విషయాలుచూసుకుంటున్నారన్నారు. వైద్యులను నిరంతరం వారికి అందుబాటులో ఉంచుతూ, వారి ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఏ రకమైనటువంటి సహాయం కావాలి, ప్రభుత్వంతో మాట్లాడి ఎలాంటివి చేయొచ్చు అనేటువంటివి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందవలసిన అన్నీ సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి అందేలా చూస్తామని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మధుసూదనరావు మరణం కావలి పట్టణానికి సోకాన్ని మిగిల్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా తప్పకుండా ఆదుకోవడం జరుగుతుందన్నారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి బయటకు తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. మధుసూదన్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.





# మార్కెట్ కు అనుగుణంగా బేల్స్ తీసుకొనిరావాలి.

## పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. విశ్వశ్రీ



కందుకూరు,


పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ మరియు తేలిక నేలల ప్రాంతీయ అధికారి లక్ష్మణ్ రావుతో కలిసి కందుకూరు లోని రెండు వేలం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు వేలం జరిగే విధానాన్ని పరిశీలించి బయ్యర్లు రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులను ఉద్దేశిస్తూ వారు ప్రస్తుత మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని వేలం లో వెళ్ళే బెల్స్ మాత్రమే తీసుకు రావాలని కోరారు. వారు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పొగాకు ఉత్పత్తి నీ వివరించారు. పొగాకు బోర్డు ఎప్పుడూ రైతుల మంచి కోసమే పని చేస్తుందని తెలిపారు. వేలం కేంద్రాల కు వచ్చే ముందు ఒకసారి తమ పొగాకు బేలను సరి చూసుకోవాలని తేమ,వేడి, షాఫ్ట్ లేకుండా చూడాలని అన్నారు. రైతు సోదరులు కచ్చితంగా గ్రేడింగ్ చేయాలని కోరారు. గ్రేడింగ్ సరిగా చేయక పోతే మార్కెట్ జరపడం కష్టం అని చెప్పారు. ఆ తరువాత కంపెనీ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నో బిడ్ లు తగ్గేలా చూడాలని సూచించారు. తదనంతరం పొగాకు బోర్డు సిబ్బంది తో సమావేశం నిర్వహించి వేలం సజావుగా సాగడానికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు,రైతులు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు..

# ఆర్యవైశ్య ఆణిముత్యాలుకు సత్కారం

## -వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అలయకమిటి

కావలి,

ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం ప్రోగ్రాం కన్వీనర్, విట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ "వివి. సునీల్ కుమార్ - కళ్యాణి' ల కుమార్తె 'సిరి జాహ్నవి' ఇంటర్మీడియట్ లో 988/1000 మరియు కుమారుడు జస్వంత్ గుప్తా టెన్త్ క్లాస్ లో 583/600 మార్కులుతో వియజదుందుభి మ్రోగించారు. ఈ సందర్బంగా కావలి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు "జాహ్నవి" మరియు "జస్వంత్" ని శాలువాతో సత్కరించి ఫ్రూట్స్ ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా "అమర వేదగిరి గుప్తా" మాట్లాడుతూ వాళ్లు భవిష్యత్తులో ఇంకా మంచిగా చదువుకొని,మంచి ర్యాంక్ లు సాధించి, ఉన్నత స్థాయిలో ఉండలిఅని, వాళ్ల తల్లిదండ్రులపేర్లునిలబెట్టాలనిఆశీర్వదించారు. పై కార్యక్రమంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిదేవస్థానం కమిటీసభ్యులైనఅమరావేదగిరిసుబ్బరాయుడుగుప్త,నల్లూరురోశయ్య,రాజారమణయ్య,బొగ్గవరపుసత్య ,ఏల్చూరు రవి,కందుకూరి సుబ్బుసత్యనారాయణ బాబు, ఓరుగంటి సురేష్ ,పోత్తూరు సురేంద్ర,పెండ్యాలవేమారావు,ఆర్యవైశ్యసంఘంకమిటీసభ్యులుచిదేళ్లసాయి పాల్గొన్నారు.



సూర్య
తెలుగు దిన పత్రిక



# సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటన






(సంగారెడ్డి ై


తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును సమీక్షంచేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు.వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు.

విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు. పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించరూ బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు.

పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు.విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడ%శీ% గొప్ప విషయం అన్నారు.అంతకుముందు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అడిషనల్ కమిషనర్ శేషుకుమార్,ఎస్ పి ఎం మురళి , పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ లు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో వికలాంగులకు సామూహిక భవనం ఏర్పాటు కై వినతి





చేర్యాల,ఏప్రిల్25

చేర్యాల,కొమురవెల్లి,మద్దూరు,దూలిమిట్ట మండలాలకు చెందిన వికలాంగులు వారికి సామూహిక భవనం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించి ఆ స్థలంలో భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాలకు వచ్చిన జనగామ జిల్లా ఎమ్మెల్యే ను,సిద్దిపేట జిల్లా రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ...చేర్యాల,కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట ఈ నాలుగు మండలాలలోని వికలాంగులు పెన్షన్ పొందేవారు 1800 పైచిలుకు అలాగే పెన్షన్ పొందని వారు 600 మంది పైచిలుకు వికలాంగులు ఉన్నారన్నారు.ఈ నాలుగు మండలానికి చెందిన వికలాంగులం కలిసి ప్రతినెల మా యొక్క సమస్యలపై అలాగే ఇతరత్రా విషయాలపై చేర్యాల పరిధిలో దొరికిన చోటల్ల ఖాళీ ప్రదేశాలలో చెట్లల్లో పుట్లలో ఎండనక వానక అవస్థలు ఎల్లబోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతూ సమావేశాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.అలాగే వారికి ప్రత్యేక స్థలం గాని భవనం కాని లేక ఇలా ప్రతినెలా గడుపుతూ ఉన్నందున వారికంటూ ప్రత్యేక స్థలాన్ని అయినా లేకుంటే ప్రభుత్వ భవనం అయినా కేటాయించి వికలాంగులకు ఇవ్వమని అడిగామన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాన్ని వికలాంగులకు తప్పకుండా కేటాయిస్తానని అన్నాడు.ఆర్డీవో స్పందించి వికలాంగులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగ వేదిక సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య,జిల్లా అధ్యక్షుడు ఆరగొండ మల్లేశం ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ సీనియర్ నాయకుడు మోటం గణేష్,ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,చేర్యాల మండల మహిళా అధ్యక్షురాలు మేకల అండాలు,చేర్యాల మండల అధ్యక్షుడు సింగారపు యాదగిరి,తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సభ్యులు ఏ మల్లేశం,సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో నడుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

(నారాయణ ఖేడ్



ఈనెల 29న సంగారెడ్డి పట్టణంలో జరిగే పూలే,అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ మనూరు మండలం హుక్రాన గ్రామంలో సమావేశం నిర్వహించారు అనంతరం కరపత్రం విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినారని విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష,అంటరాని వ్యతిరేకంగా పోరాడినారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని అన్నారు

ఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా ఆట,పాట, సాంస్కృతిక కార్యక్రమాలు,నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది జేబీ రాజు, బహుజన వాగ్గేయకారులు ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నారని జిల్లాలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసంగిస్తారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింలు నాయకులు బాలరాజు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం రాజు సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మహేష్ సామాజిక ఉద్యమ నాయకులు కాన్సిరాం చందు అనిల్ పవన్ రఘు ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకే - పట్లోళ్ల సంజీవరెడ్డి

(నారాయణఖేడ్,



ఇళ్లు లేని నిరుపేదల కండ్లలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం" అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.మనూర్ మండలంలోని దుధగోండ గ్రామపంచాయతీ పరిధిలోని గట్ లిగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువైన ఇళ్లు మంజూరు చేస్తూ, వారి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది," అన్నారు.ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించిన ఆయన, "ఒకే ఒక్క నిరుపేద కుటుంబానికైనా ఇల్లు కట్టించిన పాపాన పోలేదు" అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే వేలాది మంది పేదలకు ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, ధనరాజ్ పాటిల్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార మార్గాలు



## భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రం లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి డి సీ ఎం ఎస్ చెర్మన్ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు.

ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.

కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.

వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.

సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తూ రైతు ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.భూ భారతి చట్టం తో రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఝరాసంగం మండలం, లో ఏర్పాటు చేసిన భూ భారతి కార్యక్రమం లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో ఉన్న విధానాలను ప్రజలకు నివృతి చేయాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ–సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు

ఈ సదస్సులలో ఆర్డీవో రాంరెడ్డి , తాసిల్దారు బాల శంకర్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు..

# సీఎం సహాయనిది చెక్కలు అందించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్

ౕ నాగలి గిద్ద)నారాయణఖేడ్ నియోజికవర్గం

నాగల్గిద్దా మండల్ ఎస్గి పూర్ గ్రామానికి చెందిన ఆశ బి కి 39,500/– రు సీఎం సహాయనిది నుండి మంజూరు అయినా చెక్కులను ఉమ్మడి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్,యువనేత సాగర్ షేట్కార్లి గారు బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం నారాయణఖేడ్ లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ స్వగృహంలో నాగలిగిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తయ్యబ్ తల్లి యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నారాయణఖేడ్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ నగేష్ కుమార్ శెట్కర్ గారు అందించారు. తయాబ్ కి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం, మాజీ ఎంపీటీసీ పురంజాన్ , కృష్ణా, ఎకనాథ్,తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో చల్లదనాన్ని ఇచ్చే తాటి ముంజలు..



రేపల్లె 4.25 ప్రాంతంలో తాటి ముంజలు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రేపల్లె తీరంలోని పలు గ్రామాల నుండి తాటి కాయలు సేకరించి ఆటోలలో రేపల్లె పట్టణానికి తీసుకుని వచ్చి రింగ్ రోడ్డు సెంటర్ అంకమ్మ చెట్టు మున్సిపల్ ఆఫీస్ రోడ్ చంద్రమౌళి పార్క్ వద్ద ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ పార్క్ వద్ద. .తదితర ప్రాంతాలలో తాటి ముంజలను విక్రయిస్తున్నారు.. మూడు ముంజులు 20 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు తాటికాయల నుంచి ముంజలను తీశాక వచ్చే వ్యర్థాలను ఆటోలను తిరిగి తీసుకొని వెళుతున్నారు. వాటిని గేదలు ఎద్దులు ఎంతో ఇష్టంగా తింటాయని విక్రయ దారులు చెబుతున్నారు.. ఇటువంటి రసాయనాల ప్రభావం లేకుండా సహజ సిద్ధంగా లభించే తాటి కాయలలోని ముంజులు పోషకాలు పరంగా ఆరోగ్యపరంగా ఎంతో ఆరోగ్యకరం.. వేసవిలో తాటి ముంజులు తింటే శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చల్లదనాన్ని ఇస్తాయి ముంజులలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వటమే కాకుండా శరీరం డీహైడ్రేషన్ అవ్వకుండా ఉంటుంది ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా కూడా సహాయపడతాయి మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తాయి రోగనిరోధ శక్తిని పెంచుతాయి వీటిలో పొటాషియం కాల్షియం ఐరన్ వంటి ఖనిజాలతో పాటు బిసి విటమిన్లు ఉంటాయి కాకపోతే ఒకేరోజు ఒకే విడత వీటిని ఎక్కువ మొత్తంలో తినకూడదు రోజుకు 100 గ్రాములు వరకు తినొచ్చు 100 గ్రాముల ముందెలలో 40 క్యాలరీలు లభిస్తాయి 11 గ్రాముల కార్బోహైడ్రేట్లు అందుతాయి ఇక పిల్లలకు పాలిచ్చే తల్లులు ముంజులను తినడం మంచిది. ఇవి తల్లిపాలను వృద్ధి చేస్తాయి వేసవిలో తాటి ముంజలు తినడం ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది..

# టిడిపి కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కు 49 దరఖాస్తులు...

రేపల్లె ...




రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం మంత్రి సోదరుడు శివప్రసాద్ సూచనలతో. కూటమి ప్రభుత్వ పాలసీలో భాగంగా ప్రతి శుక్రవారం రేపల్లెతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు 49 దరఖాస్తులు వచ్చాయని.. పార్టీ కార్యాలయ ఇన్చార్జి జీవి నాగేశ్వరరావు తెలిపారు ఇందులో 30 దరఖాస్తులు ఇళ్ల స్థలాలకి సంబంధించి . 8 దరఖాస్తులు రేషన్ కార్డులు మిగిలినవి ల్యాండ్ సమస్యలపై అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు వీటిని రాష్ట్రమంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు మినిస్టర్ పిఏ సుబ్బారావు.. సూర్య రాజు వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం ఎన్ వి ఉమామహేశ్వరరావు వీరాంజనేయులు.... పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు గౌరీ రామకుమారి.. తదితరులు పాల్గొన్నారు..

# నేడు కొత్తపాలెం పంచాయతీలోని గొంది సముద్రం లో మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్న రాష్ట్ర మంత్రి సత్యప్రసాద్

రేపల్లె...



ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 14 నుండి జూన్ 14 వ తారీకు వరకు మత్స్యకారులు సముద్రంలోనికి వేటకు వెళ్లకుండా నిషేధ సమయంలో ఇచ్చే మత్స్యకార భరోసా 20000 రూపాయలు పంపిణీ కార్యక్రమంలో ఈనెల 26వ తేదీ ఉదయం 11.30 గంటలకు మత్స్యకార భరోసా, నిషేధ కాలం ఫండ్ ని రిలీజ్ చేయుటకు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి జిల్లా .ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు నిజాంపట్నం మండలం లోని కొత్త పాలెం పంచాయతీ లోని, గొంది సముద్రం వస్తున్నట్లు నిజాంపట్నం మండల మత్స్యశాఖ అధికారి సందీప్ తెలిపారు..

# హైర్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేయాలి...

**- సిఐటియూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్.**

రేపల్లె ...




..రేపల్లె డిపో పరిధిలో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్ల స్థానిక సమస్యలు పరిష్కారం కోసం డిపో మేనేజర్ సునీల్ కుమార్ ని కలిసి సమస్యలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ అందరికీ ప్రభుత్వం భద్రత కల్పించే విధంగా ఐడికార్డులు,పీఎఫ్, బస్ పాస్ లు,ఈఎస్ఐ లాంటి అమలుచేయాల్సి ఉన్నప్పటికీ అమలుచేయడం లేదు, రాష్ట్రంలో అన్ని ఆర్టీసీ డిపోల్లో ఎయిర్ బస్సు డ్రైవర్లుగా ఉపాధినీ ఎంచుకొని పనిచేస్తున్న కార్మికులు పెరుగుతున్నారు, ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా హైర్ బస్ డ్రైవర్లకు భద్రతకల్పించాలని,మరియు డిపోల పరిధిలో స్థానికంగా ఎప్పటికప్పుడు హైయిర్ బస్ డ్రైవర్ల సమస్యలును అధికారులు తెలుసుకుని గౌరవప్రదంగా పనిచేయించుకోవాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఎయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ రేపల్లె డిపో సహాయ కార్యదర్శి కే.వెంకట నాగగోపి, కోశాధికారి రవికుమార్, ఎస్ కె.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# గిన్నిస్ రికార్డులో రేపల్లె చిన్నారి అమూల్య ...

రేపల్లె .... పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన చిన్నారి ఆలా అమూల్య మ్యూజికల్ కీబోర్డ్ ఇన్స్ట్రుమెంట్లో ప్రతిభ కనబరిచి గిన్నిస్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు వారి ఆధ్వర్యంలో హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ వేణు గోపాల్ నేతృత్వంలో విజయవాడలో గిన్నిస్ రికార్డు సాధన సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణం 5వ వార్డు కు చెందిన ఆలా మోషే లావణ్య వారల ద్వితీయ పుత్రిక చిన్నారి అలా అమూల్య, వయస్సు 12 సంవత్సరములు, నేతాజీ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఎలక్ట్రానిక్ కీబోర్డ్ మ్యూజిక్ లో ప్రతిభ కనబరిచింది. ఈ రికార్డు సృష్టించడానికి రేపల్లె పట్టణ చిన్నారి అలా అమూల్య ఎన్నికై ఈ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నారు. పద్దె నిమిది దేశాల నుండి ఒకే సామాజిక మాధ్యమం వేదికగా 1078 మంది ఎలక్ట్రానిక్ మ్యూజికల్ కీబోర్డ్ వాయిద్య కారులు పాల్గొని రికార్డును సృష్టించారు. హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు పత్రము అలా అమూల్య కు అందజేశారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు పలువురు న్యాయవాదులు రేపల్లె ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వాగోలు బాబురావు ఆర్ శ్రీనివాసరావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రేపల్లె తాలూకా ప్రతినిధులు చిన్నారి అమూల్యను ప్రత్యేకంగా అభినందించారు.




# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు

(న్యాలకల్ ె

న్యాల్కల్ మండల మామిడిగి గ్రామానికి చెందిన బక్క రెడ్డి పెంట రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు నాయకత్వములో పనిచేయడానికి బి.ఆర్.ఎస్ పార్టీలోకి చేరారు. వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే

ఈ కార్యక్రమంలో చంద్రన్న,తుక్క రెడ్డి,మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# నూతన వస్త్రాధారణ మహెూత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం.



(ఝరాసంగం ె

ఝరాసంఘం మండలం నర్సాపూర్ గ్రామంలో జరిగిన పెద్దగొల్ల రవీందర్ కుమారుల నూతన వస్త్రాధారణ మహెూత్సవ వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు, ఈవెడుకల్లో లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ స్వామిదాస్,చెంగల్ జైపాల్,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



(జహీరాబాద్ పెన్ గన్)

హెుతి బి 5 లక్షలు మరియు రాయిపల్లి డి గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఈ సంధర్భంగా గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కు మరియు మండల పార్టీ అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు...

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప,జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ పాక్స్ చైర్మన్ మచెందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పర్వేజ్,మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి,విజయ్, మాజి ఎంపీటీసీ రాములు,యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, నాయకులు శంకర్,రాథోడ్ భీమ్ రావు నాయక్,మోహన్ రాథోడ్ ,ప్రేమ్ సింగ్,గ్రామ నాయకులు మామూద్ సాబ్ ,అనిల్ , సుందర్, నరేష్ ,సామెల్ ,కృపసాగర్ నర్సింలు, మల్లన్న, ప్రేమ్, సునీల్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# పోలీసులు మన దేశానికి వెన్నెముక లాంటి వారు:


**-మానసిక వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ:**

ఏప్రిల్ 25

స్థానిక బొమ్మల సత్రం పరిధిలోని నంద్యాల ఎస్పీ ఆఫీస్ నందు శాంతిరం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మానసిక వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ రక్షకభటులు (పోలీసులు) మన దేశానికి వెన్నెముక లాంటి వారు అని, వృత్తి రీత్యా 24 గంటలు కష్టపడుతుంటారని కొనియాడారు. అలాగే వారికి ఆల్కహాల్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి మరియు ఆల్కహాల్ సేవించే వారి ఆరోగ్య స్థితిగతుల గురించి తెలియజేశారు. అలాగే పోలీసు వృత్తిలో మానసిక ఒత్తిడి ఎలా అధిగమించాలి అని పోలీసు వారికి కొన్ని చిన్న చిన్న చిట్కాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పి చంద్రబాబు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండల కేంద్రంలో విద్యుత్ దీపాలు మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు





పుల్కల్ (ప్రాంతీయ ప్రతినిధి) చౌటకూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి విద్యుత్ దీపాలు మురికి కాలువలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రాత్రి వేళలో బయటికి వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు గ్రామంలో మురికి కాలువలు లేక ఉన్న కొద్దిపాటి మురికి కాల్వలను కూడా శుభ్రపరచకపోవడంతో వాటిపై దోమలు స్వైర విహారం చేసి ప్రజలకు కాటు వేయడంతో దానివల్ల డెంగ్యూ మలేరియా వంటి రోగాలు ప్రబలుతున్నాయి. దీంతో అమాయక ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ఇట్టి విషయాన్ని పలుమార్లు గ్రామ కార్యదర్శి దుష్టకి తీసుకెళ్లినప్పటికీ పంచాయతీలో నిధులు లేవు నేను ఎక్కడ అప్పు చేసి తేవాలని చెప్పడం దురదృష్టకరం కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి స్పందించకపోతే గ్రామస్తులమంతా ఏకమై తమ గ్రామంలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్పందించి తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి తమను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బదిలీ పై వెళ్లిన బ్యాంక్ మేనేజర్ కు సన్మానం


(ఝరాసంగం



ఝరాసంఘం మండల కెనరా బ్యాంకు మేనేజర్ సైదులు ఉద్యోగరీత్యా బదిలీ కావడంతో తోటి ఉద్యోగులు ఫిల్డ్ ఆఫీసర్ నిలేశ్ విఠల్ ,సిద్ధార్థ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రప్ప పటేల్, అభిలాష్ రెడ్డి , ల్యకత్ ,బసంతి పటేల్ ,సుధాకర్ రెడ్డి,లక్ష్మణ్,భాస్కర్ రెడ్డి, మజార్ అహ్మద్,శివమణి పటేల్, జగదీష్, నారాయణ,నగేష్ తదితరులు కలిసి సన్మానించారు.

# పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పాటేల్

(నారాయణ ఖేడ్



జమ్మూ కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి నారాయణఖేడ్ అజిజ్యా మసీదులో నమాజ్ చేసిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పాటేల్. శుక్రవారం ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన వారికి మొహీద్ పాటేల్ స్వయంగా నల్ల బ్యాడ్జీలను పంపిణీ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా నారాయణఖేడ్ లో శుక్రవారం ప్రార్థనల అనంతరం హిందూస్తాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నిరసన తెలిపిన ముస్లింలు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పాటేల్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన టూరిస్టుల కుటుంబాలకు తీవ్ర సంతాపం ప్రకటించారు

# వృద్ధుల ఆశ్రమంలో ఉన్న కాశమ్మ ను కలిసిన అధికారులు


(సంగారెడ్డి



జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు యాప్రాల్ లో ఉన్నటువంటి సెకండ్ ఛాన్స్ వృద్ధుల ఆశ్రమం లో ఉన్న కాశమ్మను కలవడం జరిగింది కొద్దిరోజుల క్రితం కాశమ్మ గాంధీ హాస్పిటల్ ఆవరణలో ఉండగా ఇటీవల ఆమెను సెకండ్ ఛాన్స్ వృద్ధుల ఆశ్రమం లో చేర్పించడం జరిగింది జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ లో కాశమ్మ కుటుంబ వివరాలు సేకరించి తన చిన్న కుమారుని కొడుకు మణికంఠ వివరాలు తెలుసుకొని అతనిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది తర్వాత మణికంఠను తీసుకొని యాప్రాల్ లోని సెకండ్ ఛాన్స్ వృద్ధుల ఆశ్రమంలో ఉన్న కాశమను కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్,,కాషమ్మ మనవడు మణికంఠ పాల్గొనడం జరిగింది మణికంఠ మాట్లాడుతూ మా నానమ్మను చూడడం చాలా సంతోషంగా ఉందని నెలలో రెండు మూడు సార్లు వచ్చి చూసి వెళతానని ఎటువంటి కొరత లేకుండా చూసుకుంటానని తన నానమ్మకు చెప్పడం జరిగింది తన మనవడు మనికంట నన్ను చూడడానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు కాశమ్మ.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు

(ఝరాసంగం



నూతన వస్త్రాధారణలి కార్యక్రమలాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు,డీసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచ్ లు బస్వరాజు పటేల్, పరమేష్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డాక్టర్ నాగన్న,,ఆనంద్ రాయికోటి విలాస్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# పదవ తరగతి ఫలితాలలో నంద్యాలకు వన్నెతెచ్చిన విద్యార్థులకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎండి.ఫిరోజ్ గారి చేత ప్రోత్సాహ పూర్వకమైన అభినందన సన్మానం

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల అకాడమీ విద్యా సంస్థలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. 2025 పదవ తరగతి ఫలితాలలో షేక్. ఇష్రత్ 599/600 మార్కులు సాధించి ఆంధ్ర రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నంద్యాల జిల్లాకే పేరు తెచ్చిన విద్యార్థినిని ఆమె తల్లిదండ్రులను మరియు బాల అకాడమీ విద్యాసంస్థలు 592/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన షేక్. అఫియాను,ఆమె తల్లిదండ్రులను,588/600 ద్వితీయ స్థానం లో నిలిచిన మధునాని ని, వీరితో పాటుగా 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను బాల అకాడమీ విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను వేదిక మీద కు ఆహ్వానించి నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎం.డి ఫిరోజ్ గారు మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్.ప్రసాద్ గారు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంజెఎఫ్. లయన్. ఎం.జి.వి.రవీంద్రనాథ్ గారు( జిల్లా ప్రెసిడెంట్ ఏపిపి ఎస్ఏ) బాల అకాడమీ వ్యవస్థాపకులు ఎం. సి కొండయ్య గారు, ఆయన సతీమణి ప్రభావతమ్మ గారు, ప్రిన్సిపల్ మాధవీలత మేడం గారు, దండె.దస్తగిరి గారు (రీజినల్ ప్రెసిడెంట్ ఏపి.పి.ఎస్.ఏ) పడకండ్ల. సుబ్రహ్మణ్యం గారు, ఎన్.ఎస్.ఎండి. ఆరిఫ్ గారు, పల్లె. వెంకట సుబ్బయ్య గారు ఈ సభలో పాల్గొని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో రికార్డు మార్కులతో చరిత్ర సృష్టించిన విద్యార్థిని రాష్ట్రంలో నంద్యాల జిల్లాకు మంచి పేరు సంపాదించారని ఈరోజుల్లో ఆడపిల్లలే అత్యధిక మార్కులతో విజేతలుగా నిలుస్తున్నారని వారిని మరింత ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని , ధనంతో సాధించలేనివి ఎన్నో చదువుతో సాధించవచ్చు అని, చదువు మనకు జీవితాంతం అన్ని సమయాల్లోనూ ఏ ప్రదేశంలోనైనా మనకు ధైర్యాన్ని ఇస్తుందని అలాగే ఆయన బాల్య విద్యాభ్యాసం బాల అకాడమీ పాఠశాలలో పూర్తిచేసారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయానికి కారణం పాఠశాల యాజమాన్యం పాటించిన ప్రణాళిక మరియు ఎక్కువ మొత్తంలో పరీక్షలు నిర్వహించడం ప్రతి విద్యార్థి పై కనబరిచిన శ్రద్ధ ఉపాధ్యాయులు చూపించిన అంకితభావం వారికి ఎంతో ఎంతో మేలు ను చేకూర్చాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ బాల అకాడమీ పాఠశాల నంద్యాలలోనే 50 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందిస్తూ ఎదుగులేని విద్యాసంస్థగా నిలిచిందని సామాన్య ప్రతిభ కలిగిన విద్యార్థులను కూడా ఊహించని విధంగా ఎక్కువ మార్కులు వచ్చేలాగా



కృషి చేస్తున్నారని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సభలో ప్రిన్సిపల్ మేడం మాధవీలత గారు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం పాఠశాల అవలంబించిన ప్రత్యేక ప్రణాళిక, విద్యార్థుల స్థాయిని నిర్ణయించి వారికి అనుగుణంగా పాఠాలు నేర్పించి పరీక్షలు పెట్టడం ఇవన్నీ కూడా మా ఘనవిజయానికి కారణమని, ఇందుకు యాజమాన్యానికి పూర్తిగా సహాయం అందించిన ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరం లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న ఎంజెఫ్.లయన్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ గారిని ఏపిపిఎస్ఏ సభ్యులు మరియు పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానిం చడం జరిగింది




# మలేరియా అంతం మనతోనే :

## - వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, సర్దార్ వలి .

## - వజ్రకరూరులో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ.

వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనా ఫిలాస దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. చలి జ్వరం తలనొప్పి ఒళ్ళు నొప్పులు తీవ్రంగా వణకడం కండరాల బలహీనత చాతిలో నొప్పిగా ఉండటం దగ్గు చెమటలు పట్టడం వాంతులు విరోచనాలు నీరసంగా ఉండటం ఆయాసం లాంటి లక్షణాల తో బాధపడతారని చిన్న పసి పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఈ వ్యాధితో బాధపడతారని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడు కొనట ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదుడువాపు బోదకాలు జికా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు భ్రమరాంబ, సుకన్య, తిరుమల, పద్మ, జయమ్మ, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ లలితమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి:

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా:

:ఏప్రిల్ 25




చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

# నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా

-కోట చంద్రశేఖర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి.



శతాబ్దాల చరిత్ర కలిగిన క్షవర వృత్తిని ఆధారంగా చేసుకొని బ్రతుకు జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అన్నిటినీ చంద్రబాబు గారి నాయకత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేరుస్తున్నదని,అందులో భాగంగానే దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేల నుండి రూ.25 వేలకు పెంచుతూ నిన్నటి రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.అటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ, ఇటు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలు అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలబడుతున్నందుకు తామంతా ఆజన్మాంతం ఋణపడి ఉంటామని చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు డి.కృష్ణ మూర్తి,గంగనపల్లి రమేష్ బాబు,ఆవులపాటి యుగంధర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో రాణించండి

-వై.ఎస్.ఆర్.సి.పి. మహిళా ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి.

కర్నూలు స్పోర్ట్స్ న్యూస్:

అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలో 26 నుంచి 27 వరకు జరగబోయే ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జట్టు క్రీడాకారులకు కర్నూలు రైల్వే స్టేషన్లో వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రీడలు అంటే తనకు ఎంతో ఇష్టమని రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడా నైపుణ్యంతో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు. క్రీడల వలన మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు , జట్టు కోచ్ స్వాతి , డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర జ: కార్తీక్ , కిషోర్ , శివ చరణ్ , అనిల్, నెహ్రూ ,మధు , అభిలాష్ రామ్కిరణ్ తిరుమలేష్ , మహేష్ , భరత్ ప్రవీణ్.

బాలికల జట్టు: మణి, గీతాంజలి , దైవ కృప , ప్రవళిక , బేబీ కుమారి ,సంగీత , హారిక , సాయి హర్షిత , చైత్ర,






# మలేరియా అంతం మనతోనే- ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవము:

ఏప్రిల్ 25

ప్రపంచ మలేరియా దినోత్సవము సందర్భముగా ఏప్రిల్ 25వ తేదీ శుక్రవారం నాడు డా.ఆర్. .వెంకటరమణ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు జిల్లా మలేరియా అధికారి వి. కామేశ్వ ర రావు ఆధ్వర్యములో అవగాహన ర్యాలీ నిర్వహించారు..ఈర్యాలీ డి ఎం హెచ్ ఓ కార్యా లయము నుండి ప్రారంభం అయి సాయిబాబా నగర్ ఆర్చ్ వరకు మలేరియా అంతం మనతోనే " నినాదంతో ముందుకు సాగినది. మలేరియా వ్యాధి మంచినీటిలో పెరిగే ఆడ అనాఫిలస్ దోమ కాటువల్ల వస్తుంది అని, మలేరియా వ్యాధిని జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకొని గుర్తించి చికిత్స తీసుకున్న చో పూర్తిగా నయమగునని, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు వ్య క్తి గత జాగ్రతలు తీసుకోవలెనని, ఇండ్లలో రాత్రుళ్ళు వేపాకు పొగ వేసుకోవలెనని, దోమ చిన్న దే ఐన, దానివల్ల వచ్చే అనార్థాలు ఎక్కు వని మలేరియా నివారణ ప్రజల అందరి భాద్యతని, పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకొని నీరు నిల్వ లేకుండా చూడడం మరియు ప్రతిశుక్రవారము-డ్రైడే పాటించడం వలన దోమ లు పెరగకుండా ఉంటాయి అని తద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు నని తెలియజేయడం జరిగినది. దోమలు అంతం - ఆరోగ్య శాఖ పంతం అని ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

ఈ కార్య క్రమములో జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిని, డాక్టర్. శారద బాయి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. సుదర్శన్ బాబు, జిల్లా ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారి డా. అంకి రెడ్డి, డా. కాంతారావు నాయక్, డా, భరత్ కుమార్, డా. శ్రీజ, డెమో శ్రీ రవీంద్ర నాయక్, %ూమీ ×/ష ూ%. రామ విజయరెడ్డి మరియు నంద్యాల సబ్ యూనిట్ అధికారి %ణ%.వెంకటేశ్వర రెడ్డి, మలేరియా ఆఫీస్ సిబ్బంది మరియు నంద్యాల పట్టణ ఆరోగ్యకార్య కర్తలు, ఆశాలు పాల్గొనడం జరిగినది.

# మండలం లోని అన్ని పంచాయతీ హ్యాబిటేషన్లలో ఫాగింగ్ నిర్వహించలి.

ఉలవపాడు, ఏప్రిల్ :-24

ఉలవపాడు పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మరియు పంచాయతీ వారి ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించడం జరిగింది. ఈరోజు నుండి పంచాయితీ మొత్తం అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ మరియు వైద్య ఆరోగ్యశాఖ తరపున అల్తాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ మహాసభలు జయప్రదం చేయండి : ఏఐవైఎఫ్




అస్పరి

మే 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గారు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో చారిత్రక ఆధ్యాత్మిక లౌకిక కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతిలో అఖిలభారత యువజన సమాఖ్య 17 వ జాతియ మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి 1000 మందికి పైగా యువజన ప్రతినిధులు హాజరవుతున్నారు. బిజెపి ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలు రాజకీయాలు ,నియంతృత్వ కార్పొరేట్ విధానాలు విద్య వైద్య ఉపాధి హక్కుల కోసం సామాజిక ఆర్థిక సాంఘిక సంస్కృతిక విలువలు తదితర అంశాలు కార్పొరేట్ కబంధ హస్తాల్లో నలుగుతున్న చట్టసభలు రాజకీయాలు మీడియా విలువలు- రక్షణ కోసం చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నారు. 140 కోట్లకు పైబడిన జనాభా ఉన్న భారతదేశంలో 80 కోట్లకు పైగా యువత అందులో 35 సంవత్సరాల లోపు ఉండే యువత ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో శక్తివంతమైన మానవ వనరులుగా శ్రమజీవులుగా ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తే మన దేశం గా అభివృద్ధి చెందుతుంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోది 2014 ఎన్నికల సమయంలో దేశంలో యువతకు ప్రతిఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ హామీ దశాబ్ద కాలంగా అమలకు నోచుకోలేదు. ఈ 11 సంవత్సరాల నిరుద్యోగం దేశంలో అత్యధిక శాతం పెరిగిందని ఆర్థిక గణాంకాలు తేట తెల్లం చేస్తున్నాయి. అందుకోసం మే 15వ తేదీన మహాసభ ప్రారంభం రోజు వేలాది మంది యువతీ యువకులచే భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుంది కావున మండల వ్యాప్తంగా యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి హనుమంతు గారు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న మండల సహాయ కార్యదర్శి శేఖర్, రామాంజిని ఏ ఐ వై ఎఫ్ నాయకులు రెహమాన్ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలి:

-అనుకున్న లక్ష్యం త్వరగా పూర్తి చేయండి.RDO



ఏప్రిల్ 25

పత్తికొండ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో రిసర్వే పనులు త్వరగా, పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అనుకున్న లక్ష్యం పూర్తిచేయాలని ఆర్డిఓ భరత్ నాయక్ తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ రమ్య రిసార్ట్లో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, డివిజన్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, ఆర్ఐ లు తదితరులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రిసర్వే విషయంలో రైతులతో మాట్లాడి ఎలాంటి తప్పిదాలు లేకుండా పక్కగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు